క్లుప్తంగా

భవానీ భక్తులకు పండ్లు పంపిణీ



గుడివాడ టౌన్: వేరు వేరు ప్రాంతాల నుంచి గుడివాడ మీదుగా విజయవాడ శ్రీ కనక దుర్గమ్మ ఆలయంలో భవానీ దీక్షలు విరమించ డానికి కాలినడకన వెళుతున్న భక్తులకు బుధ వారం పండ్లు, శీతల పానీయాలు పంపిణీ చేశారు. శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వ ర్యంలో సంఘ సభ్యుడు జొన్నలగడ్డ వేణు బాబు సహకారంతో ఈ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవా సంఘం అధ్య క్షుడు పుట్టి హరికుమార్, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ పి.శ్రీనివాసరావు, వైఎస్సార్‌సీపీ నాయకుడు కె.ఆంజనేయ ప్రసాద్, యాదవ సేవా సంఘం మహిళా కార్యదర్శి కె.నాగమణి, వి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య అక్షింతలు పంపిణీ

పామర్రు: అయోధ్యలోని శ్రీరామ చంద్రస్వామి వారి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేసి నట్టు విశ్వహిందూ పరిషత్ పామర్రు మండల అధ్యక్షుడు అరిగెల బాలుడు తెలిపారు. కార్యక్రమంలో మామిడి శేషారత్నకుమారి, పీఎంఎస్ ప్రసాద్, నందెపు పాండు, ఎస్.త్రివి క్రమరావు పాల్గొన్నారు.

కలిదిండిలో...

కలిదిండి: పడమటిపాలెం గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతలను బుధవారం వైభవంగా ఊరేగించారు. కార్యక్రమంలో చిట్టూరి బాలకృష్ణ, పి.నాగేశ్వరరావు, పి.వెం కట అర్జునరావు, ఎస్.వెంకట నరసింహారావు, పి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ఉయ్యూరు వెళ్లి పింఛను అందజేత



గుడివాడ టౌన్: పట్ట ణంలోని దేవరపేట 11వ వార్డు సచివా లయం-2 పరిధికి చెందిన పోతుల నారా యణరావు కంటి చికిత్స చేయించుకుని ఉయ్యూరులో విశ్రాంతి తీసుకుంటున్న నేప థ్యంలో వలంటీర్ భూపతి సతీష్ ఉయ్యూరు వెళ్లి బుధవారం పింఛను పంపిణీ చేశారు. అదే ప్రాంతానికి చెందిన మరో మహిళ షేక్ మోతి వెన్నెముక ఆప రేషన్ చేయించుకుని ఉయ్యూరులో బంధు వుల ఇంట ఉండగా, ఆమెకు సైతం రూ.3 వేలు పింఛన్ అందజేశారు.

ఆరోగ్యశ్రీతో ప్రజలకు భద్రత



గుడివాడటౌన్: ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పిస్తోం దని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వ రరావు(నాని) అన్నారు. ఇటీవల టిడ్కో గృ హాల వద్ద రోడ్డు ప్రమాదానికి గురై ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కృ ప అనే యువతికి మెరుగైన వైద్యసేవలు అం దించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను బుధవారం ఆయన నివాసంలో కృప కుటుంబ సభ్యులు కలిసి కోరారు. దీనిపై వెంటనే స్పం దించిన ఎమ్మెల్యే నాని ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ ఇందిరాదేవికి ఫోన్‌చేసి రోగి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకం ఖర్చు రూ.25 లక్షలకు పెంచిన నేప థ్యంలో చికిత్స పొందుతున్న కృపకు కార్పొ రేట్ వైద్యం అవసరమైతే రిఫర్ చేయవలసిం దిగా డాక్టర్ ఇందిరాదేవికి సూచించారు.

నెలాఖరులోగా నాడు నేడు పనులు పూర్తి చేయాలి

కలిదిండి: మండలంలో ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు ఈ నెలాఖరు లోగా పూర్తి చేయాలని మండల ఏఈ శ్రీనివా సరావు, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు కాంట్రాక్టర్లను ఆదేశించారు. పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులను అధికారు లతో కలిసి బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా కోరుకొల్లు జెడ్పీ పాఠశాలలో 9 గదులు, గుర్వాయపాలెంలో 6 గదులు, కలి దిండిలో 3 గదులు, చినతాడినాడలో 11 గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని కోరారు. కార్య క్రమంలో ఎంపీడీవో దినతేజ్, ఎంఈవో పి. ప్రభాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

చీటీ నిర్వాహకుడు అరెస్టు

పామర్రు: చీటీ పాటదారులకు డబ్బులు ఇవ్వకుండా వంచిస్తున్న చీటీల నిర్వాహకుడిని బుధవారం అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు పామర్రు సీఐ వి. శుభాకర్ తెలిపారు. పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం పామర్రు శివారు శ్రీ సాయి దుర్గనగర్ కాలనీ నివాసి తలశిల గంగాధర్ రామ్మోహనరావు పామ ర్రులో టైలరింగ్ చేస్తూ, చీటీలు నడిపేవాడు. కొంతకాలంగా చీటీ పాడిన పాటదారులకు డబ్బులు చెల్లించడం లేదు. అతని దగ్గర చీటీ వేసిన చిలుకూరి సుమతి అనే మహిళ చీటీ పాట డబ్బులు అడగటానికి వెళ్లగా ఆమెను చంపుతానని బెదిరించి డబ్బులు లాక్కున్నట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. సుమతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి బుధ వారం రామ్మోహనరావును అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతని వద్ద నుంచి నాలుగు కేజీల వెండి వస్తువులు, రూ.5వేలు నగదును మధ్యవర్తుల సమక్షంలో స్వాధీనప రుచుకుని కోర్టుకు తరలించినట్టు చెప్పారు.

విశ్వసనీయతకు మారుపేరు సీఎం జగన్



ముదినేపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, వేదికపై ఎమ్మెల్సీ జయమంగళ, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ



కనుమూరులో నూతన పెన్షన్‌లను లబ్ధిదారులకు అందిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



గుడివాడలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న దుక్కిపాటి శశిభూషణ్, గద్దే పుష్పరాణి, మట్టా నాగమణి



మండవల్లిలో పింఛను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ వెంకటరమణ, ఎంపీపీ రాము



గుడివాడలో పెన్షన్‌లు పంపిణీ చేస్తున్న నాయకులు

ముదినేపల్లిరూరల్: ముఖ్యమంత్రి జగనన్న విశ్వ సనీయతకు మారుపేరు అని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమం గళ వెంకటరమణ అభివర్ణించారు. స్థానిక మం డల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండలం లో నూతనంగా మంజూరైన సామాజిక పింఛన్లు, ఆరోగ్యశ్రీ కార్డులను బుధవారం వారు లబ్ధిదా రులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సామాజిక పింఛన్ల మొత్తాన్ని రూ.3 వేలకు పెంచి సీఎం జగన్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలుచేస్తూ విశ్వసనీయతకు నిదర్శనంగా నిలి చారన్నారు. గతంలో ఏ ప్రభుత్వ హయాం లోనూ జరగని సంక్షేమ పథకాలను అత్యంత సమర్థంగా పారదర్శకంగా పార్టీలకతీతంగా అమలు చేస్తున్న ఘనత జగనన్నకే దక్కుతుం దన్నారు. ఇచ్చిన హామీలను గాలికొదిలేసి ప్రజ లను మోసం చేసిన టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నేడు కొత్త వాగ్దానాలతో పగటి వేషగా డిలా ప్రజల ముందుకు రావడం హాస్యాస్పదమ న్నారు. విశ్వసనీయత లేని ఇలాంటి నాయకు లను ఎలాంటి పరిస్థితుల్లోనూ నమ్మవద్దని ప్రజ లకు విజ్ఞప్తి చేశారు. అనంతరం 159 మందికి నూతన పింఛన్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యన్నారాయణ, జెడ్పీటీసీ ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరె క్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ చొప్పర్ల సునీత, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోట్రు ఏసుబాబు, శీలం రామకృష్ణ, మరీదు నాగయ్య, జంపాన కోటయ్య, బొర్రా శేషుబాబు, బత్తిన కిషోర్, ఎం పీడీవో పి.మల్లీశ్వరి, తహసీల్దార్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

విశ్వసనీయతకు అర్థం వైఎస్సార్‌సీపీ

కనుమూరు(పామర్రు): ఇచ్చిన హామీలను అన్నిం టిని అమలుచేసి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం విశ్వసనీ యతకు అర్థంగా నిలిచిందని పామర్రు ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని కనుమూరు గ్రామంలో వైఎస్సార్ పెన్షన్ కానుకల వారోత్సవాలలో భాగంగా బుధవారం పెన్షన్ పం పిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా పెన్షన్ లబ్ధిదారుల సంఖ్య పెరుగుతూ వస్తోంది తప్ప ఎక్కడా తగ్గటం లేదని, తెలుగుదేశం పార్టీ, ఎల్లోమీడియా వాస్తవాలను వక్రీకరించి దు ష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. మండలంలో కొత్తగా 194 పెన్షన్‌లు వచ్చాయని, వీటితో కలిపి మండలంలో మొత్తం 8,109 పెన్షన్‌లు ఇస్తున్నామ న్నారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి అశోక్‌కు మార్, వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరు మళ్ల రమాదేవి, ఎంపీటీసీలు పి.రత్నకుమారి, యార్లగడ్డ పావని, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు యార్లగడ్డ రవీంద్ర, కుంపటి నాగరాజు, మెరకనప ల్లి అంబేద్కర్, కొడాలి సురేష్, ఆంజనేయులు, మండల నాయకులు కాకర్ల వెంకటేశ్వరరావు, పెయ్యల రాజు, సర్పంచ్‌లు సుఖవేణి, విజయభార తి, మట్టా శ్రీలక్ష్మి, తోట పోలాక్షి, మండల సచివా లయ కన్వీనర్ ముప్పిడి సురేష్‌రెడ్డి, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, గ్రామ కార్యదర్శి సోమేశ్వరరావు తదితరులు పాల్గొ న్నారు.

ఇచ్చిన హామీని నెరవేర్చే నేత జగన్

గుడివాడటౌన్(నందివాడ): రాష్ట్రంలో ఎంతోమంది నాయకులు పరిపాలన చేసినా ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని వైఎస్సార్ సీపీ నాయకులు కొనియాడారు. కొత్తగా మంజూ రైన పెన్షన్‌లతో పాటు రూ.3 వేలకు పెంచిన పెన్ష న్‌ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం కె.కన్వెన్ష న్‌లో ప్రారంభించారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.భవన్నారాయణ, ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వర రావు, ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్సార్‌సీపీ సీని యర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, జెడ్పీటీసీ కందుల దుర్గాకుమారి, వైస్ ఎంపీపీలు జయరాజు, సుధాకరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొ న్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్

గుడివాడరూరల్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిం టిని నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగ న్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ అన్నారు. గుడి వాడ మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వం అందజేసే పెరిగిన రూ.3వేల పెన్షన్ల పం పిణీ కార్యక్రమంలో గుడివాడ ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగమణి, ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీ టీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణలతో కలసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో జగన న్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకుంటే మరింత సంక్షేమ పథకాలు, అభివృద్ధి జరుగుతుం దని వివరించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ మట్టా నాగ మణి, ఎంపీపీ గద్దే పుష్పరాణి మాట్లాడుతూ కొత్తగా మంజూరైన 107 పెన్షన్లతో కలసి మొత్తం మండలంలో 5546 పెన్షన్లు రూ.3వేల చొప్పున పం పిణీ చేస్తున్నామన్నారు. అనంతరం రూ.3వేలు చొప్పున నూతనంగా మంజూరైన 107 పెన్షన్లను దుక్కిపాటి, మట్టా, గద్దే పెన్షన్‌దారులకు అందజే శారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ అధ్య క్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎంపీపీ భట్టు నాగమ ల్లేశ్వరి, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, గుంటాకోడూరు ఎంపీటీసీ సభ్యుడు అంగడాల శ్రీరామాంజనేయులు, ఎంపీడీ వో అనగాని వెంకటరమణ, ఈవోపీఆర్డీ వెంకటేశ్వ రరావు, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, పంచాయతీ కార్యదర్శులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

దొండపాడులో...

మండల పరిధిలోని దొండపాడు గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డ్ కమిటీ చైర్ పర్సన్ మట్టా నాగమణి విక్టర్, ఎంపీపీ గద్దే పుష్ప రాణి పంపిణీ చేశారు. గ్రామంలోని సచివా లయం వద్ద జరిగిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం లో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని పెన్షన్‌దా రులకు రూ.3వేల చొప్పున పెరిగిన పెన్షన్లను అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, వైస్ ఎం పీపీ భట్టు నాగమల్లేశ్వరి, సైదేపూడి గ్రామ సర్పంచ్ దుంపల వెంకమ్మ, సచివాలయ కన్వీ నర్ గద్దే వెంకట రామాంజనేయులు(రాము), పంచాయతీ కార్యదర్శి స్నేహలత, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, గ్రామస్తులు, పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డుల పంపిణీ

మండవల్లి: స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బుధవారం 110 మంది లబ్దిదారులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ స్మార్ట్ హెల్త్ కార్డులు, పెంచిన పింఛ న్లను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ మండవల్లి మండలంలో నెలకు 7,071 మందికి రూ.2 కోట్ల 9 లక్షలు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసా ద్(రాము), జెడ్పీటీసీ ముంగర విజయనిర్మల, ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, వైస్ ఎం పీపీ అగస్టీ ఆదివిష్ణు, సర్పంచ్ మెండా ఝాన్సీ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు బేతపూడి ఏసోబు రాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొమ్మనబోయిన గోకర్ణయాదవ్, సర్పంచ్‌లు బోనం శేషగిరి, నాగథాసి థామస్, చేబ్రోలు సుధారాణి, బూర్ల భోగేశ్వరరావు, ఎంపీటీసీ కమదన నాయనబాబు, కోఆప్షన్ సభ్యుడు దత్తాడ డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పెనమకూరు, కనకవల్లి గ్రామాల్లో రూ.1.12 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



పెనమకూరులో గ్రామ సచివాలయ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

తోట్లవల్లూరు: ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలను తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహ న్‌రెడ్డికే దక్కుతుందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. మండలంలోని పెనమకూరులో రూ.1.03 కోట్లతో నిర్మించిన గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్, సిమెంటు రహదారులను ప్రారంభించటంతోపాటు రూ.3 వేలకు పెంచిన వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీని ఆయన బుధవారం ప్రారంభించారు. అనంతరం కనకవల్లిలో రూ.9 లక్షలతో నిర్మించిన శ్మశానవా టిక ప్రహరీ, కర్మల భవనాన్ని అనిల్‌కుమార్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అవ్వా, తాతలకు ఇచ్చిన మాట ప్రకారం వైఎస్సార్ పెన్షన్ కానుకను రూ.3 వేలకు పెంచారన్నారు. పల్లెల్లో గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వెల్‌నెస్ సెంటర్‌లు నిర్మించటం ద్వారా రూ.కోటితో సామాజిక ఆస్తిని ఏర్పాటు చేసినట్లవుతోందని, గ్రామ గ్రామాన నిర్మిస్తున్న ఈ భవనాల నిర్మాణం అభివృద్ధి కాదా అని ఆయన ప్రతిపక్షాలను ప్రశ్నిం చారు. జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజల వద్దకే వైద్యసేవలను అందిస్తున్నారన్నారు. నాడు-నే డుతో పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం జగనన్నదేనన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు కార్పొరేట్ వైద్యసేవలు, గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో సిమెంటు రోడ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందన్నారు.

అధికారం కోసం టీడీపీ వెంపర్లాట..

అధికారం కోసం టీడీపీ వెంపర్లాడుతోందని ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఎద్దేవా చేశారు. సంక్షేమ పథకాలను ఎత్తేసే దమ్ము లేక తాము కూడా అన్ని పథకాలు ఇస్తా మంటూ కల్లబొల్లి కబుర్లతో విష ప్రచారం చేస్తు న్నారని మండిపడ్డారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజా మణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వర రెడ్డి, సర్పంచ్‌లు నందేటి గంగాభవాని, పెనమకూరి నరసింహశర్మ, ఎంపీటీసీ మరీదు మధుబాబు, తహసీల్దార్ కుసుమకుమారి, ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు, మండల సచివాలయ కన్వీనర్ నడ కుదురు రాజేంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు బోలెం శ్రీని వాసరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు యరగాని శివశంకర్, పంచాయతీ కార్యదర్శి సుభాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలేకు ఘన నివాళి



గుడివాడలో సావిత్రీబాయి పూలేకు నివాళులు అర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



తోట్లవల్లూరులో సావిత్రిబాయి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ రాజామణి

గుడివాడటౌన్: గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘం ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయం తి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మెయిన్ రోడ్‌లోని సావిత్రీబాయి పూలే విగ్ర హానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బీసీ సంఘం నియోజ కవర్గ అధ్యక్షుడు దారం నరసింహారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావులకొల్లు మల్లేశ్వరరావు, సీని యర్ జర్నలిస్ట్ బండారు రాధాకృష్ణ, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ సయ్యద్, బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ప్రభాకరరావు, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు నయనవరపు శేషుబాబు, డి.వెంకటే శ్వరరావు, జె.కనకదుర్గ, మూడెడ్ల ఉమ, టి.రాధ, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

- సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరిం చుకుని మల్లంపల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పంచవటి కాలనీ మున్సిపల్ ప్రైమరీ ఉపాధ్యాయు రాలు సుధారాణిని ఘనంగా సత్కరించారు. విద్యా ర్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమం లో ట్రస్ట్ చైర్మన్ మల్లంపల్లి వెంకట్రావు, తోట త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

- స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో స్థానిక ఆర్కే జూనియర్ కళాశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి సమీర్, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరులో...

తోట్లవల్లూరు: స్థానిక మండల పరిషత్ కార్యా లయంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మట్టా రాజేష్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. సావిత్రిబాయి చిత్రపటానికి ఎంపీపీ రాజామణి పూలమాల వేసి నివాళి అర్పిం చారు. ఎంపీడీఓ తుంగల స్వర్ణలత, తహసీల్దార్ ఎం.కుసుమకుమారి, ఎంఈఓలు వెంకటేశ్వరరావు, సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గురజలో...

ముదినేపల్లిరూరల్: గురజ జెడ్పీ హైస్కూల్లో సావి త్రిబాయి పూలే జయంతి బుధవారం ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం జి.కృష్ణమోహన్ ఆధ్వర్యం లో సావిత్రిబాయి చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

కైకలూరులో...

కైకలూరు: స్థానిక వైవీఎన్నార్ ప్రభుత్వ కళాశాలలో బుధ వారం సావిత్రిబాయి పూలే జయంతిని కాలే జీలో ఐక్యూ ఏసీ కో ఆర్డినేటర్ జాలాబాబు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డి.ఉదయ్‌ప్రకాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మండవల్లిలో...

మండవల్లి: స్థానిక గ్రంథాలయం వద్ద బీఆర్ అంబేడ్కర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు, ప్రొఫెసర్ ఎస్.విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం ద్వారా 201 మందికి వైద్య సేవలు

కూచిపూడి(మొవ్వ): మొవ్వ మండలం కూచిపూ డిలోని రవి ప్రకాష సిలికానాంధ్ర సంజీవని వైద్యా లయంలో రెండు రోజుల పాటు సాగిన ఉచిత వైద్య శిబిరం ద్వారా 201 మంది వైద్య సేవలు అందుకు న్నారు. పమిడిముక్కల మండలం పెనుమత్స గ్రామానికి చెందిన దండమూడి సరోజ కుటుంబ సభ్యుల సహకారంతో మంగళ, బుధవారాల్లో నిర్వ హించిన ఈ శిబిరం ద్వారా మొవ్వ, పమిడిముక్కల మండలాలకు చెందిన రోగులకు డాక్టర్ దండ మూడి సరోజ(ఎండీ జనరల్) పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కొనసాగుతున్న 'జగనన్న ఎందుకు కావాలి'

గుడివాడటౌన్: జగనన్న ఎందుకు కావాలి కార్య క్రమం బుధవారం స్థానిక 27వ వార్డు సచివా లయం వద్ద జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 27వ వార్డుకు చెందిన 2,923 మంది లబ్దిదారులకు ప్రత్యక్షంగా రూ.9 కోట్ల 16 లక్షల 13 వేల 116, 1,366 మంది లబ్ధిదా రులకు పరోక్షంగా రూ.5 కోట్ల 39 లక్షల 72 వేల 519, మొత్తం రూ.14 కోట్ల 55 లక్షల 85 వేల 635 పంపిణీ చేశారని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలాకాంత్, నాయకులు పి.నరేష్, ఉమామహేశ్వరరావు, వెం కట రమణ, మాజీ కౌన్సిలర్ బెజవాడ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ముదినేపల్లి రూరల్: మండలంలోని చిగురుకోట జెడ్పీ హైస్కూల్లో 8వ తరగతి విద్యార్థులకు బుధ వారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, బీసీ నేత కోమటి విష్ణువర్ధన్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్ ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్ష సేవలు ప్రారంభం



మందుల కిట్లు అందజేస్తున్న కమిషనర్

గుడివాడటౌన్: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజ లకు వైద్యసేవలు దగ్గరవుతున్నాయని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. స్థానిక 26వ వార్డు, మందపాడు 21వ నంబరు సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష ఫేజ్-2 సేవలను బుధవారం ప్రారంభించారు. మందపాడు శిబిరం లో పురుషులు 305, స్త్రీలు 220, మొత్తం 525 మం దికి, 26వ వార్డు శిబిరంలో పురుషులు 267, మహిళలు 297, మొత్తం 564 మందికి వైద్య పరీ క్షలు నిర్వహించారు. అనంతరం ఉచితంగా మం దులు అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో వైఎస్సా ర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మండలి హనుమంత రావు, అధికార ప్రతినిధి ఎంవీ నారాయణరెడ్డి, మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహారావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎ.కృష్ణమోహన్, టి.రమణ కుమార్, నరేంద్ర, వైద్యులు దుష్యంత, కావ్య, కెజియా, తిలక్‌రావు, ప్రజ్ఞేష్, సుష్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి


- గృహ నిర్మాణ శాఖ ఈఈ రవికాంత్
- దొండపాడు, మోటూరు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాల పరిశీలన



దొండపాడులో ఇళ్ల నిర్మాణాలను పరిశీలించి అధికారులకు సూచనలిస్తున్న ఈఈ రవికాంత్

గుడివాడరూరల్: జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని గృహ నిర్మాణ శాఖ అధికారులకు ఈఈ బీఎస్ రవికాంత్ సూచిం చారు. మండలంలోని మోటూరు, దొండపాడు గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలను, వాటి పురోగతులను హౌసింగ్ డీఈ ఎం.రామోజీనాయక్, ఇతర అధికారులతో కలసి బుధవారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఇళ్ల నిర్మాణాలు, లబ్ధిదారులకు అందిస్తున్న సేవల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో వివిధ దశల్లో ఉన్న ఇళ్ల నిర్మాణా లను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేలా లబ్ధిదా రులకు అవగాహన కల్పించాలని సూచించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. కార్యక్రమంలో హౌసింగ్ అధికారులు, సిబ్బంది, ఆయా గ్రామాల్లోని ఇళ్ల నిర్మాణ లబ్ధిదా రులు పాల్గొన్నారు.

జగన్నాథుడికి లక్ష తులసి పూజ



ముదినేపల్లిరూరల్: రెండో పూరీగా ప్రసిద్ధి చెందిన మండలంలోని వడాలి శ్రీజగన్నాథస్వామి ఆలయం లో స్వామివారికి లక్ష తులసి పూజ బుధవారం వైభ వంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుడు అగ్ని హోత్రం శ్రీనివాస రామానుజాచార్యుల ఆధ్వర్యం లో స్వామికి ప్రత్యేక పూజలు జరిపి లక్ష తులసి పూజ చేశారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాస రావు, చైర్మన్ మద్రివాడ సుబ్బలక్ష్మి, పాలకవర్గ సభ్యులు పర్యవేక్షణ చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

కైకలూరు: కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రచారంలో భాగంగా దొడ్డిపట్ల, శీతనపల్లి గ్రామాల్లో వికసిత్ సంకల్ప భారత్ యాత్ర కార్యక్రమాలు బుధవారం నిర్వహించారు. బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీ నర్ వేంపాటి విష్ణురావు, యాత్ర మండల ఇన్‌చార్జి కీర్తి రామ్‌ప్రసాద్, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ కిరణ్, సర్పంచ్ పద్మావతి, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు దత్తాశ్రమంలో అనఘాష్టమి వ్రతం

మండవల్లి: లోకుమూడి దత్తాశ్ర మంలో గురువారం ఉదయం 9 గంట లకు ప్రధాన అనఘా ష్టమి వ్రతం నిర్వ హించనున్నట్లు ఆశ్రమ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉద య్‌శంకర్ బుధ వారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నసమా రాధన కార్యక్రమం జరుగుతుందన్నారు.